www.aksharadarbar.com
మంగళవారం 06, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :156 | పేజీలు : 04 | వెల : 05

భూపాలపల్లిలో గద్దర్ విగ్రహం

- వచ్చే వర్ధంతి నాటికి ఏర్పాటు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

02

అంతా ఆయన ఇష్టం!

నీటిపారుదల శాఖలో జగద్ 'లీలలు'

మరిన్ని కథనాలు రేపటి సంచికలో

ఆయన ప్రభుత్వ అధికారి. నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతల్లో ఉన్నారు. కానీ, ప్రభుత్వ విధానాలను అమల్లో పెట్టరు. సొంత నిర్ణయాలనే ఆచరణలో పెడుతారు. పనుల పర్యవేక్షణ కోసం సర్కార్ ఏర్పాటు చేసిన కార్యాలయానికి వెళ్లటం అంటే ఆయన గారికి నచ్చదు. అంతేకాదు ఆ కార్యాలయంలో పనిచేయడానికి సర్కారు నియమించిన ఇతర అధికారులు, ఉద్యోగులను కూడా ఆఫీస్ కు దూరంగా ఉంచుతారు. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ కార్యాలయంలో ప్రస్తుతం జరుగుతున్న పనులకు సంబంధించిన రికార్డులేవీ ఉండవు. కంప్యూటర్, ప్రింటర్ వంటివి పనిచేయవు. రిపేర్ చేయాల్సి ఉంటే అవసరం లేదంటారు. చివరకు ఆఫీస్ లో లైట్ కూడా వెలగదు. ఇక ఇన్ వర్డ్ అవుట్ వర్డ్ వంటివి పనిచేయవు. డ్రాయింగ్ బ్రాంచ్, ఏబీతో పాటు ఇతర సెక్షన్లదీ అదే పరిస్థితి. ఇక్కడ అధికారులు, ఉద్యోగులకు వర్క్ డిస్ట్రిబ్యూషన్ ఉండదు. ఒకరు చేయాల్సిన పనిని మరొకరు చేస్తారు. మొత్తానికి ఇక్కడ టేబుల్స్, కుర్చీలు ఉంటాయి కానీ, దస్త్రాలేవీ కనబడవు. నిర్దేశిత పనులేవి జరగవు. ఇదేమిటని ఆఫీస్ అధికారులు, ఉద్యోగుల్లో ఎవరైన ప్రశ్నించటం కాదు గులిగినా శంకరగిరి మాన్యాలే. అసంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు, ఉద్యోగులను సార్ బదిలీపై పంపిస్తారు. దీంతో నామ్ కే వాస్తేగా ఆఫీసు ఉంటుందే కానీ.. అందులో ప్రభుత్వ కార్యకలాపాలేవీ జరగడం లేదు. ములుగు జిల్లా ఏటురునాగారంలోని నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయం ప్రత్యేకత ఇది. ఈ డివిజన్ కార్యాలయం బాస్ గా ఉన్న కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈఈ) వల్లభనేని జగదీశ్వర్ ఇక్కడ పదేండ్ల నుంచి పని చేస్తున్నారు. దశాబ్ద కాలంగా ఒకే చోట.. ఒకే పోస్టులో పాతుకపోయిన ఆయన లీలలు అన్నీ ఇన్నీ కావని తెలిసింది. ఆఫీస్ నిర్వహణ నుంచి మొదలుకొని ఈ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇరిగేషన్ పనుల పర్యవేక్షణ వరకు అడుగడుగునా అంతా నా ఇష్టం అనే విధంగా నడుచుకుంటున్నారు.

- అక్షర దర్బార్, నిఘా విభాగం

- ప్రభుత్వ నిబంధనలు, నిర్ణయాలు బేఖాతరు
- సొంత నిర్ణయాలు అమలు.. సామ్రాజ్యం నిర్మాణం
- ఏటూరునాగారంలో పేరుకే డివిజన్ కార్యాలయం
- ఆఫీసుకు దూరంగా అధికారులు, ఉద్యోగులు
- రికార్డులు ఉండవు, కంప్యూటర్, ప్రింటర్ వంటివి పనిచేయవు
- హనుమకొండలో క్యాంపు ఆఫీస్ కేంద్రంగా కార్యకలాపాలు
- ప్రైవేట్ కంప్యూటర్ల ద్వారా డిపార్ట్ మెంట్ పనులు
- ఉన్నత స్థాయి అధికారుల ఆశీస్సులతో ఇష్టారాజ్యం
- ఏటూరునాగారం ఇరిగేషన్ ఈఈ వల్లభనేని తీరు ఇది
- పదేళ్ల నుంచి ఒకే చోట పనిచేస్తున్న అధికారి నిర్వాకంపై 'అక్షర దర్బార్' లో ప్రత్యేక కథనాలు

02

వసూళ్లపై నిఘా

పరకాలలో ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాపుల ఓనర్ల నుంచి వ్యవసాయ శాఖలోని ఓ అధికారి డబ్బు వసూలు చేయడంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలిసింది. సదరు అధికారి ఎప్పటి నుంచి ఇక్కడ పనిచేస్తున్నారు.. ఎవరెవరి నుంచి ఎంత వరకు డబ్బు వసూలు చేశారు.., ఏ కారణాలతో డబ్బు గుంజారనే వివరాలను లోతుగా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన వసూళ్ల బాగోతం వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది. - అక్షర దర్బార్, పరకాల

- వ్యవసాయ అధికారిపై నిఘా విభాగాల నజర్
- ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ ఓనర్ల నుంచి దందా
- వెలుగులోకి వస్తున్న ఆసక్తికర విషయాలు
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

03

కంపు కొడుతున్న కాటారం

డ్రైనేజీలు లేక రోడ్లపై నిలుస్తున్న నీరు

- డెంగీ బారిన పడుతున్న చిన్నారులు
- సంబంధం లేనట్లుగా చోద్యం చూస్తున్న అధికారులు

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

అంతా ఆయన ఇష్టం!

(నీటిపారుదల శాఖలో జగద్ 'లీలలు')

- ప్రభుత్వ నిబంధనలు, నిర్ణయాలు బేఖాతరు
- సొంత నిర్ణయాలు అమలు.. సామ్రాజ్యం నిర్మాణం
- ఏటూరునాగారంలో పేరుకే డివిజన్ కార్యాలయం
- ఆఫీసుకు దూరంగా అధికారులు, ఉద్యోగులు
- రికార్డులు ఉండవు, కంప్యూటర్, ప్రింటర్ వంటివి పనిచేయవు
- హనుమకొండలో క్యాంపు ఆఫీస్ కేంద్రంగా కార్యకలాపాలు
- ప్రైవేట్ కంప్యూటర్ల ద్వారా డిపార్ట్ మెంట్ పనులు
- ఉన్నత స్థాయి అధికారుల ఆశీస్సులతో ఇష్టారాజ్యం
- ఏటూరునాగారం ఇరిగేషన్ ఈఈ వల్లభనేని తీరు ఇది
- పదేళ్ల నుంచి ఒకే చోట పనిచేస్తున్న అధికారి నిర్వాకంపై 'అక్షర దర్బార్' లో ప్రత్యేక కథనాలు

అక్షర దర్బార్, నిఘా విభాగం: ఆయన ప్రభుత్వ అధికారి. నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతల్లో ఉన్నారు. కానీ, ప్రభుత్వ విధానాలను అమల్లో పెట్టరు. సొంత నిర్ణయాలనే ఆచరణలో పెడుతారు. పనుల పర్య వేక్షణ కోసం సర్కార్ ఏర్పాటు చేసిన కార్యాలయానికి వెళ్లటం అంటే ఆయన గారికి నచ్చదు. అంతేకాదు ఆ కార్యాలయంలో పనిచేయడానికి సర్కారు నియమిం చిన ఇతర అధికారులు, ఉద్యోగులను కూడా ఆఫీస్ కు దూరంగా ఉంచుతారు. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ కార్యాలయంలో ప్రస్తుతం జరుగుతున్న పనులకు సంబంధించిన రికార్డులేవీ ఉండవు. కంప్యూటర్, ప్రింటర్ వంటివి పనిచేయవు. రిపేర్ చేయాల్సి ఉంటే అవసరం లేదంటారు. చివరకు ఆఫీస్ లో లైట్ కూడా వెలగదు. ఇక ఇన్ వర్డ్ అవుట్ వర్డ్ వంటివి పనిచేయవు. డ్రాయింగ్ బ్రాంచ్, ఏబీతో పాటు ఇతర సెక్షన్లదీ అదే పరిస్థితి. ఇక్కడ అధికారులు, ఉద్యోగులకు వర్క్ డిస్ట్రి బ్యూషన్ ఉండదు. ఒకరు చేయాల్సిన పనిని మరొకరు చేస్తారు. మొత్తానికి ఇక్కడ టేబుల్స్, కుర్చీలు ఉంటాయి కానీ, దస్త్రాలేవీ కనబడవు. నిర్దేశిత పనులేవి జరగవు. ఇదేమిటని ఆఫీస్ అధికారులు, ఉద్యోగుల్లో ఎవరైన ప్రశ్నించటం కాదు గులిగినా శంకరగిరి మాన్యాలే. అసంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు, ఉద్యో గులను సార్ బదిలీపై పంపిస్తారు. దీంతో నామ్ కే వాస్తేగా ఆఫీసు ఉంటుందే కానీ.. అందులో ప్రభుత్వ కార్యకలాపాలేవీ జరగడం లేదు. ములుగు జిల్లా ఏటు రునాగారంలోని నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయం ప్రత్యేకత ఇది. ఈ డివిజన్ కార్యాలయం బాస్ గా ఉన్న కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈఈ) వల్ల భనేని జగదీశ్వర్ ఇక్కడ పదేండ్ల నుంచి పని చేస్తున్నారు. దశాబ్ద కాలంగా ఒకే చోట.. ఒకే పోస్టులో పాతుకపో యిన ఆయన లీలలు అన్నీ ఇన్నీ కావని తెలిసింది. శాఖలో ఉన్నత స్థాయిలో గల అధికారుల ఆశీస్సులతో 'తన దారి రహదారి' అనే రీతిలో అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారు. పారదర్శకతను పక్కనపె డితే ప్రభుత్వ నిబంధనలేవి కూడా పాటించటం లేదు. నిబంధనలకు నీళ్లు వదులుతూ తన రూటే సప'రేట్' అని చాటుతున్నారు. ఆఫీస్ నిర్వహణ నుంచి మొదలు కొని ఈ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇరిగేషన్ పనుల పర్యవేక్షణ వరకు అడుగడుగునా అంతా నా ఇష్టం అనే విధంగా నడుచుకుంటున్నారు.

హనుమకొండలోని ప్రైవేటు క్యాంపు ఆఫీస్ లో శాఖ కార్యకలాపాలు

హనుమకొండలో క్యాంపు ఆఫీస్

పనుల పర్యవేక్షణకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పలుమార్లు నీటిపా రుదల శాఖలో పునర్వ్యవస్థీకరణ చేసింది. చివరిసారి 2021లో పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఇందులో భాగంగా ఏటూరునాగారం కేంద్రంగా నీటిపారుదల శాఖలో ఓ డివిజన్ కార్యాలయం ఏర్పడింది. 2014 నుంచి ఏటూరునాగారం కేంద్రంగా పనిచేస్తున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన జగదీశ్వర్ పునర్వ్యవస్థీకరణ తర్వాత కూడా ఏటూరునాగారం డివిజన్ ఈఈ బాధ్యతల్లోనే కొనసాగుతున్నారు. హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చి వెళుతున్న ఆయన మార్గం మధ్యలో హనుమకొండలో ప్రత్యేకంగా క్యాంపు ఆఫీస్ నిర్వహిస్తున్నారు. కేయూ జంక్షన్ సమీపంలో ఓ రిటైర్డ్ ఇంజినీర్ ఇంట్లోని మొదటి అంతస్తులో ఈ క్యాంప్ ఆఫీసు పని చేస్తుంది. ఏటూరునాగారం డివిజన్ లో ఇరిగేషన్ పనులు చేస్తున్న ఓ కాంట్రాక్టు సంస్థదిగా చెబుతున్న ఈ క్యాంప్ ఆఫీస్ నుంచే ఏటూరునాగారం డివిజన్ కు సంబంధించిన ఇరిగేషన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. హైద రాబాద్ నుంచి వచ్చే ఈఈ జగదీశ్వర్ హనుమకొండ లోని క్యాంప్ ఆఫీసు నుంచే విధులు నిర్వహిస్తున్నారు. ఏటూరునాగారం డివిజన్ పరిధిలోని పనుల పర్యవేక్ష ణకు వెళ్లినా తిరిగి రాత్రి హనుమకొండలోని క్యాంప్ ఆఫీస్ కు చేరుకుంటున్నారు. ఏటూరునాగారం డివిజన్ కార్యాలయంలో పనిచేయాల్సిన డిపార్ట్ మెంట్ అధికా రులు, ఉద్యోగులు హన్మకొండలోని క్యాంప్ ఆఫీసు లోనే ప్రైవేట్ కంప్యూటర్ల ద్వారా డిపార్ట్మెంట్ పనులు చేస్తున్నారు. క్యాంప్ ఆఫీస్ కేంద్రంగానే ఏటూరునా గారం ఇరిగేషన్ డివిజన్ పనులు జరుగుతున్నాయి. ఏటూరునాగారంలో ప్రభుత్వం సమకూర్చిన డివిజన్ కార్యాలయం వాడకుండా ఆ కార్యాలయం అధికా రులు, ఉద్యోగులు ఈఈ ఆదేశాలతో క్యాంప్ ఆఫీస్ లోనే ఎంచక్కా తమ పనులను ముగిస్తున్నారు. ప్రతిష్టా త్మకమైన దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ఇంటెక్ వెల్ నిర్వహణ, సమ్మ క్క బ్యారేజీ, కరకట్టల నిర్మా ణం, పాలెం వాగు వంటి ప్రాజెక్టు వంటి పనులు గల ఏటూ రునాగారం డివిజన్ లో క్షేత్రస్థాయిలో ఉంటూ విధులు నిర్వహించాల్సిన ఇరిగేషన్ ఈఈ తమ డివిజన్ లోని అధికారులు, ఉద్యోగులతో కలిసి హనుమకొండ కేంద్రంగా క్యాంప్ ఆఫీసు ద్వారా కార్యకలాపాలు సాగి స్తుండటం నీటిపారుదల శాఖలో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఏటూరునాగారం ఇరిగేషన్ డివిజన్ లో ప్రధానంగా ఈఈ జగదీశ్వర్ తీరుపై 'అక్షర దర్బార్' లో ప్రత్యేక కథనాలు.

భూపాలపల్లిలో గద్దర్ విగ్రహం

- వచ్చే వర్ధంతి నాటికి ఏర్పాటు
- ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాల పల్లి పట్టణంలో గద్దర్ విగ్రహాన్ని వచ్చే వర్ధంతి వరకు ఏర్పాటుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగ ళవారం ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా భూపాల పల్లి పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మె ల్యే పాల్గొన్నారు. అంతకుముందు పట్టణం లోని జయశంకర్ సర్కిల్ నుండి భారత్ ఫంక్షన్ హాల్ వరకు సాగిన ర్యాలీలో ఎమ్మె ల్యే పాల్గొన్నారు. గద్దర్ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కత్తుల వంతెన మీద కవాతు చేసిన కామ్రేడ్ గద్దర్ పీడిత వర్గాల గొంతుకగా నిలిచారని పాటనే అస్త్రంగా చేసుకొని ప్రజా ఉద్యమాల్లో సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించారని ఎమ్మె ల్యే జిఎస్ ఆర్ గుర్తు చేశారు. విప్లవోద్యమం, దళితోద్యమం, మలిదశ తెలంగాణోద్యమంలో అగ్గిగళంతో యుద్ధం చేశారని అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు ప్రతిరూపం గద్దర్ అని కొనియాడారు. పీడిత, తాడిత కులాల వైపు నుంచి అనునిత్యం పోరాడిన గద్దరన్నను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని అన్నారు. అంతకుముందు జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి జయశంకర్ సార్ విగ్రహా నికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

నర్సంపేట, అక్షర దర్బార్ : భారతదేశ యువత మొత్తం బీజేపీ వైపు చూస్తోందని నర్సంపేట బీజేపీ నాయకులు అన్నారు. మంగ ళవారం నర్సంపేట రూరల్ మండల శివారులోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీ మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి రాణా ప్రతాపరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గార్ల గడ్డ తండ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నాయకులు అంగోత్ వీరన్న , మూడ్ నవీన్ , ఆంగోత్ సుబ్బు, బానోత్ వీరు నాయక్, అజ్మీరా సంతోష్, మూడ్ శ్రీకాంత్, బానోత్ రాజు, పాల్తియ అన్వేష్, మట్టేవాడ రవితో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్, సర్పంచ్ అభ్యర్థులుగా యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించి, మెజార్టీ గ్రామాలను కైవసం చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- పరకాలలో ఓ అధికారి దర్జాగా ఫర్టిలైజర్స్ షాపుల నుంచి వసూళ్లు
- షాపును బట్టి ముందుగానే అమౌంట్ ఫిక్స్
- ఇవ్వకపోతే షాపులో తనిఖీ తప్పదని ఓనర్లకు సంకేతం
- అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న వసూళ్ల బాగోతం
- ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లోనూ ఇదే పరిస్థితి
- చర్చనీయాంశమైన కొందరు వ్యవసాయ అధికారుల తీరు

బదిలీపై వెళ్లనున్న అధికారుల్లో కొందరు వసూళ్ల దందా

హనుమకొండ జిల్లా పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచం పుచ్చుకుంటున్న సబ్ రిజిస్ట్రార్ సునీతను, మరో వ్యక్తిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిస్ట్రార్ ఏసీబీ వలలో చిక్కడం సంచలనం కలిగించింది. ఇదింకా స్థానికులు మరిచిపోక ముందే ఇక్కడ వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఓ అధికారి వసూళ్లకు తెర లేపడం చర్చనీయాంశమైంది. మరో కొద్ది రోజుల్లో బదిలీపై వెళ్లనున్నందున తాను విధులు నిర్వహిస్తున్న కార్యక్షేత్రం పరిధిలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపుల నుంచి ఆయన డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. తాను బదిలీపై వెళ్లనున్నానని, కొంత డబ్బు ఇవ్వాలని ముందుగా షాపుల యజమానులకు సమాచారం ఇస్తూ స్పందించని షాపుల ఓనర్లకు

02

తనిఖీ పేరుతో ఏదో ఒక లొసుగును గుర్తించి కేసు నమోదు చేయడం తప్పదనే సంకేతాన్ని పంపుతున్నారు. ఇంకేముంది.. వెళ్లిపోయే వాడితో ఎందుకొచ్చిన తలనొప్పి అంటూ ఫర్టిలైజర్స్ షాపుల ఓనర్లు సదరు అధికారి ఫిక్స్ చేసిన అమౌంట్ ను సమర్పించుకుంటున్నారు. ఇలా ఒక్కో షాపు నుంచి ఈయన గారికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు అందుతున్నట్లు తెలిసింది. దీంతో కొద్ది రోజుల నుంచి ఇతని వసూళ్ల బాగోతం పరకాలలో హాట్ టాపిక్ గా మారింది. మరో కొద్ది రోజుల్లో బదిలీ కానున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇతర మండలాల్లో గల వ్యవసాయ అధికారుల్లో కూడా కొందరు ఇలాగే వసూళ్ల బాట పట్టినట్లు ఇపుడు ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది.

–అక్షర దర్బార్, పరకాల

వసూళ్లపై నిఘా

- వ్యవసాయ అధికారిపై నిఘా విభాగాల నజర్
- ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ ఓనర్ల నుంచి దందా
- వెలుగులోకి వస్తున్న ఆసక్తికర విషయాలు
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్, పరకాల: పరకాలలో ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాపుల ఓనర్ల నుంచి వ్యవసాయ శాఖలోని ఓ అధికారి డబ్బు వసూలు చేయడంపై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలిసింది. సదరు అధికారి ఎప్పటి నుంచి ఇక్కడ పనిచేస్తున్నారు.. ఎవరెవరి నుంచి ఎంత వరకు డబ్బు వసూలు చేశారు.., ఏ కారణాలతో డబ్బు గుంజారనే వివరాలను లోతుగా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన వసూళ్ల బాగోతం వెలుగులోకి వస్తున్నట్లు తెలిసింది. హనుమకొండ జిల్లా పరకాలలో ఐదేళ్ల నుంచి పనిచేస్తున్న వ్యవసాయ శాఖలోని ఓ అధికారి తాను బదిలీపై వెళ్ళనున్న దృష్ట్యా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాపుల ఓనర్ల నుంచి కొద్దిరోజులుగా డబ్బు వసూలు చేస్తుండటంపై సోమవారం 'అక్షర దర్బార్' లో 'ఇదేమి శ్రీనివాసా..!' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనం వ్యవసాయ శాఖలో కలకలం రేపింది. ప్రధానంగా ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు సదరు అధికారి ఎప్పటి నుంచి పరకాలలో పనిచేస్తున్నారు, ఏ కారణాలు పేర్కొంటూ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, సీడ్స్ షాపుల ఓనర్ల నుంచి ఎంత మేరకు డబ్బు గుంజాడనేది ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆయన వసూళ్ల వ్యవహారం తెరపైకి వస్తున్నట్లు సమాచారం. అక్రమార్జన కోసం తాను పనిచేస్తున్న మండలానికి పొరుగున ఉన్న మండలంలో కూడా తానే విధులు నిర్వహించేలా పతక రచన చేసుకొని రెండు మండలాల్లోనూ అందిన కాడికి దండుకున్నట్లు నిఘా విభాగాల అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కొన్ని ఫర్టిలైజర్స్ దుకాణాల నిర్వహణకు లైసెన్సుల జారీలో డబ్బు వసూలు చేశారని, ఒక్కో లైసెన్స్ ఇప్పించడంలో రూ.30 వేలు తీసుకున్నారని నిఘా విభాగాల చెవిన పడినట్లు సమాచారం. అంతేకాదు ఆయా ఫర్టిలైజర్ షాపుల్లో పీసీఎస్ మిషన్ నిర్వహణలో లోపాలను పేర్కొంటూ యాజమానుల నుంచి డబ్బు వసూలు చేసినట్లు కూడా వెలుగు చూసిందని సమాచారం. సీడ్ విషయంలో ఓ డీలర్ నుంచి ఏకంగా రూ.50 వేలు వసూలు చేశారని కూడా నిఘా విభాగాల అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. వసూలు చేసిన డబ్బు పంపకం లోనూ తమ శాఖలోని ఇతర అధికారులతో సదరు అధికారికి గ్యాప్ ఏర్పడినట్లు తెలిసింది. డీఏఓ ఆఫీస్ లో ఇవ్వాలని కూడా ఆయన వసూళ్లకు పాల్పడినట్లు అందిన సమాచారంతో నిఘా విభాగాల అధికారులు నివేదిక రూపొందించే పనిలో ఉన్నట్లు తెలిసింది. వ్యవసాయ శాఖలోనూ ఆయన తీరుపై ప్రస్తుతం చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

కంపు కొడుతున్న కాటారం

- డ్రైనేజీలు లేక రోడ్లపై నీలుస్తున్న నీరు
- డెంగీ బారిన పడుతున్న చిన్నారులు
- సంబంధం లేనట్లుగా చోద్యం చూస్తున్న అధికారులు

అక్షర దర్బార్ , కాటారం : జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో ఐదు మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న కాటారం ఇప్పుడు కంపుకొడుతోంది. ఎటు చూసిన మురికి కాల్వలతో పాటు పందల స్వైరవిహారాలు, మృత కళేబరాలు దర్శనమిస్తుండగా ఆయా కాలనీల ప్రజలు రోగాల బారిన పడుతూ ఆస్పత్రులకు బయలుదేరుతున్నారు. పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు మిన్నకుండిపోతుండడంతో ఎవరికి చెప్పుకోలేక ఆయా కాలనీవాసులు 'మమ్మల్నీ పట్టించుకోండి.. మహాప్రభో' అంటూ వేడుకుంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేక కొన్నీ వీధులు, అసలే డ్రైనేజీ సిస్టం లేక కొన్ని గల్లీలు వెరసి మురికి కూపానికి కేరాఫ్ అడ్రస్ గా కాటారం మండల కేంద్రం దర్శనమిస్తోంది. ఇక విసిగి వేశారిన ప్రజానీకం రోడ్డుపైకి వచ్చి నిరసనలు చేసేందుకు సమాయత్తం అవుతున్నారు.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా..

కాటారం సబ్ డివిజన్ కేంద్రంగా పిలువబడుతున్న పట్టణం. ఐదు మండలాలకు మధ్యగా ఉండడంతో పలు మండలాల నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చి స్థిర పడుతుండగా జనాభా ప్రతిపాదిక ప్రకారం త్వరలో మున్సిపాలిటీ అయ్యే అవకాశాలు మెండుగా కనపడుతున్నాయి. మరో అవకాశం ఏంటంటే స్వయానా ఐటీ మినిష్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సొంత మండలం. ఇన్ని అవకాశాలు దండిగా ఉన్న కాటారం మండలకేంద్రంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలా వర్షాకాలం వచ్చిందంటే చాలు కంపుకొడుతూ రోడ్లపై మురికి కాల్వలు దర్శనమిస్తున్నాయి. ఓవైపు మినిష్టర్ శ్రీధర్ బాబు సొంత మండలంపై నిధులు కేటాయిస్తూ మమకారం చూపిస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా మారుతున్న దని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పెరుగుతున్న డెంగీ కేసులు..

కాటారంలో పందుల స్వైర విహారంతో పాటు డ్రైనేజీలు లేకపోవడంతో మురికి కాల్వలు ఏర్పడిన దోమలు పెరగుతున్నాయి. దీంతో ఆయా కాలనీల్లోని ప్రజలు మరీ ముఖ్యంగా చిన్నారులు డెంగీ బారిన పడుతున్నారు. దీంతో తమ స్థోమతకు మించి హన్మకొండ లాంటి పట్టణాల్లో లక్షలు పెట్టి వైద్యాన్ని చేయించుకుంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రేనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోయిన కనీసం బ్లీచింగ్ పౌడర్ లాంటివి చల్లైనా రోగాల బారి నుంచి కాపాడాలంటూ జనాలు వేడుకుంటున్నారు.

పట్టించుకోని అధికారులు..

ఓ వైపు ప్రభుత్వం వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ఎప్పకప్పుడూ కలెక్టర్‌లకు ఆదేశాలిస్తున్నా అందుకు భిన్నంగా

కాటారంలోని సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు సొంత మండలమని తెలిసినా కూడా కాటారం మండల కేంద్రం అపరిశుభ్రత దుస్థితిపై మంత్రికి ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ప్రత్యేక అధికారితో పాటు కార్యదర్శి పట్టించుకోకపోవడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడిందని జిల్లా ఉన్నతాధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో స్పాట్ అడ్మిషన్స్

అక్షర దర్బార్, కాటారం: రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో మిగిలిన సీట్లకు ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్స్ దరఖాస్తుల స్వీకరణ చేపడుతుండగా కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో సైతం దరకాస్తులను స్వీకరించనున్నట్లు కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.రాజ్‌కుమార్ ఓ ప్రకనటలో తెలిపారు.దరఖాస్తుల్లో ఎంపికైన విద్యార్థులకు ఆగష్టు 12వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ చేస్తామని ప్రిన్సిపాల్ వెల్లడించారు.కాలేజీలో ఖాళీ సీట్ల వివరాల కోసం http//tg polycet.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.అడ్మిషన్స్ తీసుకునే అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దుగ్గొండి, అక్షర దర్బార్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సంపేట వైసీపీ కిరణ్ కుమార్ సూచించారు. మంగళవారం దుగ్గొండి పోలీస్ స్టేషన్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని నర్సంపేట ఏఏసీ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ మాట్లాడారు.

మహిళా ప్రయాణికులకు బహుమతుల ప్రధానం

అక్షర దర్బార్, హ నుమ కొండ : ఆర్టీసీ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అందజేస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. మంగళవారం హన్మకొండ బస్టాండ్ లో హనుమకొండ, వరంగల్ –1,2 డిపోలకు సంబంధించిన డీలక్స్ బస్సుల మహిళ ప్రయాణికుల లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరం సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎం పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించి మాట్లాడుతూ.. డీలక్స్ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులకు ప్రతి 15రోజులకు ఒకసారి ఈ గిఫ్ట్ స్కీం ద్వారా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఓ) కే భాను కిరణ్, వరంగల్–2 డిపో మేనేజర్ వీ జ్యోత్స్న, హనుమకొండ బస్టాండ్ ఏఎంటి ఏ స్వామి, ట్రాఫిక్ సూపర్ వైజర్స్ నజియా సుల్తానా, జ్యోత్స్న హనుమకొండ డిపో మెకానికల్ సూపర్ వైజర్ వి.చంద్రశేఖర్, ఉద్యోగులు పబ్బాల వెంకటేశ్వర్లు, అలీ, నిర్మల తదితరులు పాల్గొన్నారు. బహుమతులను కాసం పుల్లయ్య క్లాత్ స్టోర్స్ అందజేస్తున్నట్లు వారు తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పట్టాలిపిస్తామని రైతులకు ఎర?!

- దళారులకు కేరాఫ్‌గా మారిన సర్వే నెం 399...
- 50 ఎకరాల ప్రభుత్వ భూమిని చూపుతూ నగదు దోపిడీకి యత్నం.
- ఎకరానికి రూ.1లక్ష నుంచి రూ.2లక్షల వరకు వసూళ్లు ?

అక్షర దర్బార్, కేసముద్రం : ప్రభుత్వ భూమికి పట్టాలిస్తామని అమాయక గిరిజనులకు మోసం చేసేందుకు దళారులు తెరలేపారు. పోడు భూములకు పట్టాలిప్పించినట్లుగానే మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా పట్టా చేయిస్తామని లక్షల్లో వసూలు చేసేందుకు సిద్ధమయ్యారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్ పరిధిలో సర్వే నెం.399లో 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అయితే ఈ భూమి భూక్యారం తండా, మహమూద్ పట్నం సమీపంలో ఉండడంతో దళారులు ఈ గ్రామ అమాయక రైతులకు వల వేస్తున్నారు. తమకు అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, మీ పేరు పట్టా చేయిస్తామని రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు వసూళ్లకు యత్నిస్తున్నట్లు సమాచారం. గతంలో దళారుల చేతిలో మోసపోయిన రైతులు ఇప్పటికే ఫిర్యాదులు చేసినా పట్టించుకోని పరిస్థితి నెలకొంది. తాజాగా ఈ భూమిపై కన్నేసిన దళారులు అక్రమార్జనకు పూనుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని పలు స్వచ్ఛంద సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి.

తప్పుడు పత్రాలతో తతంగం..

బంజారా గిరిజన బిడ్డలకు, ఇతర సామాజిక వర్గానికి చెందిన వారికి దళారులు స్థానికంగా గ్రామ పరిధిలో 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దీన్ని మీ పేరుపై పట్టా చేపిస్తామని కొంత మంది దళారులు నమ్మ బలికి లక్షల్లో వసూళ్లకు పాల్పడే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ఈ తతంగంపై స్థానిక అధికారులు మొదలు, ఉన్నతాధికారుల వరకు లోపాయికారి ఒప్పందం కుదిరిందని తెలుస్తోంది. తప్పుడు పత్రాలు సృష్టిస్తూ ఈ తతంగానికి తెరలేపుతున్నట్టుగా స్థానికుల ద్వారా తెలియవస్తుంది. పోడు భూముల పట్టాలను ఆసరగా చేసుకున్న దళారులు.. ఆ కార్యక్రమంలో భాగంగానే ఈ అక్రమ పట్టాల జారీకి తెరలేపారని సమాచారం. పేద బంజారా బిడ్డల నుంచి లక్షలు సొమ్ము చేసుకోవడానికి ఇదే మార్గమని దళారులు కాచుకు కూర్చున్నారు. ఇప్పటికే ఈ తతంగానికి గతంలో పలువురు రైతులు బలైనట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ ల్యాండ్ సర్వే పూర్తికాగా.. అటు పోడు భూములకు బీఆర్ఎస్ ప్రభుత్వం పలువురికి పట్టాలు ఇవ్వడంతో.. తాజాగా.. సర్వే నెం 399లో 50 ఎకరాలకు పట్టాలు ఇప్పిస్తామని చెప్పి నగదు కాజేసేందుకు తెరలేపారు. అయితే దళారుల వద్ద ఈ భూమి గురించి కనీసం కాస్తుకు సంబంధించిన పత్రాలు కూడా లేని పరిస్థితి. మరి అలాంటిది.. ఎవరి అండతో ఈ ఎత్తుగడకు తెరలేపారన్నది చర్చనీయాంశంగా మారింది. బడా రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ ఎత్తుగడకు తెరలేపినట్టుగా మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని పలు స్వచ్ఛంద సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. గిరిజన పేద బిడ్డల నుంచి భూమిని ఆస్తిగా చూపిస్తూ.. చేతులోకి రాని దాన్ని చేతుల్లోనే ఉన్నట్టు కనికట్టు కడుతున్న ఈ దళారులపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇక ఇదిలా ఉంటే.. గతేడాది ఇదే భూమి విషయంలో బాధితులుగా ఉన్నవాళ్లు.. కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. నాటి నుంచి మొదలు.. నేటి వరకు ఎలాంటి పరిష్కారం కాకపోగా.. ఇప్పుడు మరికొంత మంది నెత్తిన టోపీ పెట్టేందుకు ప్రస్తుతం రాజకీయ పక్షాల నేతలతో చేతులు కలిపిన దళారులు కుట్రలకు తెరలేపారు. మరి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు చేపడతారా లేదా వేచి చూడాల్సిందే మరి.

అపోహలు మానండి.. బ్యాంక్ సేవలు వినియోగించుకోండి

ఏడీబీ బ్యాంక్ మేనేజర్ సతీశ్

అక్షర దర్బార్, పరకాల : అపోహలు మాని మీ సందేహాలను బ్యాంక్ కు వచ్చి కలిసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని పరకాల ఏడీబీ బ్యాంక్ మేనేజర్ శేరి సతీశ్ అన్నారు. పరకాల ఏడీబీ బ్రాంచీలో రూ.1,50,000 రుణమాఫీ అయిన రైతులు దాదాపు 2500 మంది ఉంటారని వారికి రూ.20 కోట్ల మాఫీ అయినట్లు తెలిపారు. ఆగస్టు 15 లోపు ఇంకొక 2000 మందికి దాదాపు రూ.30 కోట్లతో మాఫీ అవుతాయని తెలిపారు. రుణమాఫీ వచ్చిన రైతులు ఏమాత్రం అనుమానాలకు తావు ఇవ్వకుండా ధైర్యంగా బ్యాంకు వచ్చి రైతు రుణాలు తీసుకోవాలని కోరారు.

బాధిత కుటుంబానికి చేయూత

అక్షర దర్బార్, తొర్రూరు: మండలంలోని అమ్మా పురం గ్రామానికి చెందిన ఉడుత రమేశ్ ఇటీవల మృతిచెందడంతో మంగళవారం వారి కుటుంబానికి అమ్మా పురం అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో రూ.12,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రమేశ్ అకాల మరణం అయ్యప్ప భక్త మండలికి తీరని లోటని అన్నారు. రమేశ్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని ప్రజాయుద్ధనౌక గద్దర్

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : అలుపెరుగని ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ అన్నారు. గద్దర్ వర్థంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యమాలకు మారుపేరుగా, పేద వర్గాలకు అండదండగా నిలిచి సామాజిక విప్లవానికి నాంది పలికిన విప్లవకారుడు అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడని నేటితర ఉద్యమకారులకు ఆదర్శ పాత్రుడని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీధర్ తోపాటు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనాథను అక్కున చేర్చుకున్న నాగుర్ల..

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన లింగయ్య అనే అనాథ కొన్నేండ్లుగా ఒంటరిగానే జీవిస్తున్నాడు. ఆ గ్రామానికి చెందిన హింగే రామారావు, ఇతర కుల పెద్దలు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన స్పందించి హనుమకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో మాట్లాడి అందులో చేర్పించారు. సహృదయ వృద్ధాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ చోటు, యాఖూబీలతో మాట్లాడి బాగా చూసుకోవాలని, ఆయన బాగోగులకు అయ్యే ఖర్చును తానే భరిస్తాననే భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవి, నాయకులు కాంటువాడి రాజులోనే ఉపేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.